# బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలి

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపు





# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 30 జూన్ 2026 పేజీలు : 8

# మానని గాయాలు

## సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో ఘోర ప్రమాదానికి ఏడాది





- ప్రమాదంలో 54 మంది కార్మికులు మృతి
- ప్రమాదాల నుంచి పాఠాలు నేర్వని సర్కార్
- పరిశ్రమల్లో భద్రతపై దృష్టిపెట్టని ప్రభుత్వం
- మృతుల కుటుంబాలకు దక్కని పూర్తి పరిహారం

5

# రైతులను ఆదుకుంటాం

- బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్
- సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కూరెళ్లలో ఏరువాక పౌర్ణమి

5



# శ్రీ గురు పీఠంలో ఏరువాక పూర్ణిమ ప్రత్యేక పూజలు

## పారిజాత మొక్కలు నాటిన ప్రముఖులు





**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 29:** శ్రీ గురు పీఠంలోని దత్తాత్రేయ మహాస్వామి పంచాయతన దేవాలయం,శ్రీ షిరిడి సాయినాథ దేవాలయంలో ఏరువాక పూర్ణిమ సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనంలో అభిషేకం,అర్చన కార్యక్రమాలు జరిగాయి.షిరిడి సాయిబాబా దేవాలయంలో కాకడ హారతి,మధ్యాహ్న హారతి నిర్వహించారు. శాస్త్రుల నటరాజ్ శర్మ,శాస్త్రుల శ్రీహర్ష ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,గూడూరు గ్రామ సర్పంచ్ బేగరి నర్సయ్య,మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్,శ్రీ గురు పీఠం సమన్వయకర్త కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్,సుదర్శన్ గౌడ్,కొత్తపేట యాదగిరి,భాస్కర్ గుప్తా,రాజేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అనంతరం గురు పీఠం ప్రాంగణంలో పారిజాత మొక్కలు నాటారు.మధ్యాహ్న హారతి అనంతరం శ్రీ పద్మారావు, వెంకటలక్ష్మి దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగొని శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సుహాసిని రెడ్డి, వెంకటరామిరెడ్డి,పద్మారావు దంపతులను శాలువాతో సత్కరించారు.దత్తాత్రేయ స్వామి, షిరిడి సాయినాథుల ఆశీస్సులు వారి కుటుంబాలపై ఎల్లవేళలా ఉండాలని,ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని చైర్మన్ శివ కుమార్ గౌడ్,ట్రస్ట్ సభ్యులు ఆశీర్వదించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిరాల అభివృద్ధికి రోటరీ క్లబ్ నిరంతర సహాయ సహకారాలు

**లేక్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ రాజశేఖర్ వోదెల**

**సదాశివపేట సరస్వతి శిశు మందిరంలో నూతన అంతస్తుప్రారంభం**

**ప్రాజెక్టును స్పాన్సర్ చేసిన ప్రీమియర్ ఎనర్జీస్ డైరెక్టర్ చిరంజీవిసదాశివపేట**




**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి ఎర్ర వీరేందర్ గౌడ్ జూన్ 28:** సమాజంలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిరాల అభివృద్ధిలో పాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, పాఠశాలల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని రోటరీ క్లబ్ లేక్ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు రాజశేఖర్ వదెల తెలిపారు. సదాశివపేట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల నూతన అంతస్తును ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సదాశివపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రభు ఓదెల మాట్లాడుతూ.. గతంలో ఈ స్కూల్‌కు టాయిలెట్ల సదుపాయాన్ని కల్పించామని గుర్తు చేశారు. అదే సమయంలో పాఠశాలకు అవసరమైన అదనపు అంతస్తును నిర్మించాలని సంకల్పించామని, నేడు ఆ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి ప్రారంభించడం ఎంతో తృప్తిని ఇచ్చిందని అన్నారు.ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం అందించిన ప్రీమియర్ ఎనర్జీస్ డైరెక్టర్ చిరంజీవి మాట్లాడుతూ.. విద్యార్థుల వికాసానికి ఉపయోగపడే ఈ ప్రాజెక్టును స్పాన్సర్ చేయడం తమకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. పాఠశాలలోని చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయని, మంచి వాతావరణం కలిగిన ఈ పాఠశాల భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ కార్యదర్శి శివాని , నీలిమ ఓదెల , సదాశివపేట రోటరీ క్లబ్ అశోక్ బుస కార్యదర్శి , ఎల్ క్టైడ్ కార్యదర్శి రాచన్న స్వామి, కోశాధికారి వేణు , సర్వీస్ డైరెక్టర్ చీల మల్లన్న, చిలుకూరి నరేందర్ , ప్రవీణ్ , అన్నపూర్ణ , సుధీర్ పాల్గొన్నారు.అలాగే పాఠశాల సమితి అధ్యక్షులు రామకృష్ణ , పాఠశాల కమిటీ అధ్యక్షులు అశోక్, కార్యదర్శి తంగడపల్లి లక్ష్మణ్ , సరాపు శ్రీనివాస్, కోడూరు అంజయ్య, పాఠశాల ప్రధానాచార్యులు సంగమేశ్వర్ మరియు ఇతర కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## సహజీవనం చేస్తున్న మహిళ హత్య కేసు: నిందితుడికి జీవిత ఖైదు

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 29:** శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడు వడ్డే రాములు (33)కు జిల్లా ప్రధాన న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.హత్నూర మండలం పాల్పనూరు గ్రామానికి చెందిన రాములుతో సదాశివపేటకు చెందిన కొమ్మిరే నర్సమ్మ అలియాస్ రేణుక (30) ఏడాదిగా సంగారెడ్డిలో సహజీవనం చేస్తోంది.డబ్బుల విషయంలో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి.2023 ఆగస్టు 23న రేణుకను చిన్న గోటిముక్కుల శివారు అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి చీరతో గొంతు బిగించి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. మరుసటి రోజు చాకరిమెట్ల గుడి ఎదురుగా మృతదేహాన్ని తల్లిదండ్రులు గుర్తించారు.శివ్వంపేట పోలీసులు కేసు నమోదు చేయగా,అప్పటి తూప్రాన్ సీఐ శ్రీధర్ దర్యాప్తు చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ నిందితుడిని దోషిగా తేల్చి శిక్ష విధించారు.ఈ కేసులో కృషి చేసిన దర్యాప్తు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్,శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి,సిబ్బందిని ఎస్పీ అభినందించారు.హత్య వంటి తీవ్ర నేరాలపై చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్పీ హెచ్చరించారు.

## పలు గ్రామాల్లో సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు





**జహీరాబాద్, జూన్ 29(ప్రజా జ్యోతి న్యూస్) :** నియోజకవర్గ మండలంలోని 9 గ్రామాలకు సంబంధించి ప్రతి గ్రామానికి 5లక్షల చొప్పున మొత్తం 45 లక్షలు రూపాయలను మంజూరు చేయించి సోమవారం అల్గోల్ 5లక్షలు, హుగ్గెల్లి 5లక్షలు, బుచినెల్లి 5లక్షలు, శేఖపూర్ తాండ లక్షలు, బూర్దిపాడ్ 5లక్షలు మొత్తం 25లక్షల నిధులతో సిసిరోడ్డు పనులను శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు, మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణతో కలిసి గ్రామాలలో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం సిసి రోడ్ల పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు మచ్చేందర్, రాజు, చెశ్మొద్దీన్, రాథోడ్ భీమ్ రావు నాయక్, గోవర్ధన్ రెడ్డి, అరుణ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరూ రాథోడ్, చిన్న రెడ్డి, సయీద్, పర్వేజ్ పటేల్, శ్రీకాంత్, సోషల్ మీడియా విజయ్ అల్గోల్ గ్రామ సర్పంచ్ చెల్ల శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ బుజ్జమ, నాయకులు అనిల్, ముబీన్, రాచప్ప, అలోక్, నర్సింలు, శ్యామ్, రాజా సాబ్, నర్సింలు, ప్రేమ్, ప్రవీణ్, వరాల్, హుగ్గెల్లి గ్రామ సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మాజి ఎంపీటీసీ రాములు, దత్తు రెడ్డి, అహ్మద్, తుకారాం, శంకర్, కిష్టారెడ్డి, కాసిం ఆలీ,మధు, గౌస్, షకీల్, బుచినెల్లి గ్రామ సర్పంచ్ సునీత శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఇనాయత్ అలీ గ్రామ నాయకులు గోవింద్ రెడ్డి, బస్వరాజ్, రామ్ చందర్, రత్నం, సుధాకర్, గౌస్, మల్లికార్జున్, బాబు, అబ్బాస్ అలీ, శారీఫొద్దీన్, శేఖపూర్ తండా సర్పంచ్ కె.మోహన్, నాయకులు ప్రకాష్, శారద భాయి, శంకర్, విజయ్, దశరథ్, గ్రామాల వార్డ్ మెంబర్ లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మరవెల్లిలో రైతు బజార్‌కు శ్రీకారం





**అందోలు, జూన్ 29, (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పండించిన కూరగాయలకు సరైన మార్కెట్ కల్పించడంతో పాటు స్థానిక వ్యాపారులకు ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతో మరవెల్లి గ్రామంలో నూతన కూరగాయల మార్కెట్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ మార్కెట్ ప్రారంభంతో గ్రామంలో రైతు-- వినియోగదారుల మధ్య ప్రత్యక్ష వ్యాపారానికి మార్గం సుగమమైందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. సంప్రదాయ పద్ధతిలో గుమ్మడికాయ కొట్టి మార్కెట్‌ను ప్రారంభించిన అనంతరం గ్రామ సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాల నిర్మాణం మాత్రమే కాదని, రైతులు, చిన్న వ్యాపారులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఇలాంటి శాశ్వత వేదికలు అవసరమని అన్నారు. రైతులు తమ పంటలను నేరుగా విక్రయించుకునే అవకాశం కల్పించడం ద్వారా వారికి గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉంటుందని తెలిపారు.
కొత్త మార్కెట్ ప్రారంభాన్ని పురస్కరించుకుని మొదటి రోజు దుకాణాలు ఏర్పాటు చేసిన ప్రతి వ్యాపారికి రూ.200 చొప్పున ప్రోత్సాహక నగదు అందజేయడం విశేషంగా నిలిచింది. దీనివల్ల మరింత మంది వ్యాపారులు మార్కెట్‌లో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతారని నిర్వాహకులు పేర్కొన్నారు.
గ్రామ ప్రజలకు ఒకేచోట తాజా కూరగాయలు అందుబాటులోకి రావడంతో పాటు రైతులకు రవాణా ఖర్చులు తగ్గి, మధ్యవర్తులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని స్థానికులు పేర్కొన్నారు. ఈ మార్కెట్‌ను భవిష్యత్తులో మరింత విస్తరించి గ్రామీణ రైతులకు ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దాలని గ్రామ ప్రజాప్రతినిధులు సంకల్పం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివశరణ్, ఉపసర్పంచ్ వెండికోల్ బూమయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ పెద్దగొల్ల సాయిబాబా, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రతాప్ రమేష్ జోషి, కేరూర్ సర్పంచ్ సాయి కార్తీక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, రైతులు, వ్యాపారులు, యువకులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
మరవెల్లిలో ప్రారంభమైన ఈ నూతన కూరగాయల మార్కెట్ రైతులకు గిట్టుబాటు, వినియోగదారులకు నాణ్యత, గ్రామానికి ఆర్థిక చైతన్యాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటైన ప్రజా ప్రయోజన వేదికగా నిలుస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


# సీజ్ చేసిన బుక్స్ యూనిఫామ్స్ ఎక్కడ..?

**రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ కు సంబందించిన సీజ్ చేసిన బుక్స్ యూనిఫామ్స్ ఎక్కడ పాయె..**

**సీజ్ చేసిన బుక్స్ యూనిఫామ్స్ విలువ సుమారు 10 లక్షల విలువ..**

**మండల విద్యాధికారి పని తీరుపై ఆగ్రహం వ్యక్తం.. ప్రజావాణిలో ఫిర్యాదు.. చేసిన పబ్బతి సంతోష్**

**జహీరాబాద్, జూన్ 29(ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని గత 15 రోజుల క్రితం రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ కు సంబంధించిన బుక్స్ యూని ఫామ్స్, విద్య చట్టానికి విరుద్ధంగా అమ్ము తున్నారని నమ్మదగ సమాచారం తెలుసు కున్న ఎంఈఓ, సిబ్బంది అక్కడికి చేరుకొని అధిక రేట్లకు బుక్స్ యూని ఫామ్స్ అమ్మకాలు జరుపు తుండగా యూనిఫామ్స్ బుక్స్ ను సీజ్ చేయడం జరిగింది. వాటి విలువ సుమారు 10 లక్షల వరకు ఉంటుందని, సంతోష్ వ్యక్తం చేశారు. గత వారం రోజుల క్రితం పాఠశాల యాజమాన్యం సంబంధిత అధికారుల అనుమతి లేకుండానే సీజ్ ను తొలగించి, యదావిధిగా అమ్మకాలు విక్రయాలు జోరుగా కొనసాగిస్తున్నారు. ఒక ప్రభుత్వ మండల విద్యా శాఖాధికారి అధికారికంగా సీజ్ చేసిన షెట్టర్ను, ఓ గది తాళాలను పగులగొట్టి స్కూల్ యాజమాన్యం షెట్టర్ను, ఓ గదిని తెరిచి యధావిధిగా కార్యకలాపాలు నిర్వహిస్తు న్నప్పటికి, అధికారులు మాత్రం ఆఫీస్ కే పరిమితం అయ్యారే తప్ప, అటు చూసిన పాపాన పోలేదు. కావున సంబంధిత అధికారులు ఏ రీతిలో పనిచేస్తున్నారు. అర్థమవు తుందని, మండల విద్యాశాఖాధికారి నుండి ఎటువంటి చర్యలు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కావున ఈ ఘటన వెనుక ఉన్న వాస్తవాలను వెతికితీసి బాధ్యులపై కఠిన చర్యలు కోసుకోవాలని


తేది: 29.26.2026
స్థలం: జహీరాబాద్

గౌరవ జిల్లా కలెక్టర్ గారు / ప్రజావాణి అధికారి గారు,
సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

**విషయం:** జహీరాబాద్ మండల విద్యాధికారి మరియు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం నిబంధనల ఉల్లంఘనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.

నేను పబ్బతి సంతోష్ కుమార్, జహీరాబాద్ పట్టణ నివాసిని. జహీరాబాద్ పట్టణంలోని రావుస్ పాఠశాల యాజమాన్యం, విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల కార్యాలయ ప్రాంగణంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు మరియు ఇతర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారని సంబంధిత మండల విద్యాధికారి గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.నా ఫిర్యాదు మేరకు స్పందించిన మండల విద్యాధికారి కార్యాలయం నుండి సంబంధిత సిబ్బందిని పంపించి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల అనంతరం పాఠశాల ప్రాంగణంలోని ఒక గదిని, కార్యాలయ షట్టర్‌ను సీజ్ చేయడం జరిగింది. ఆ గదిలో సుమారు రూ.10 లక్షల విలువైన పుస్తకాలు, యూనిఫారాలు మరియు ఇతర వస్తువులు ఉన్నట్లు సమాచారం.అయితే, కొన్ని రోజుల తరువాత పాఠశాల యాజమాన్యం సంబంధిత అధికారుల అనుమతి లేకుండానే సీజ్ ను తొలగించి, యథావిధిగా పుస్తకాలు మరియు యూనిఫారాల విక్రయాలను కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై మళ్లీ మండల విద్యాధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.ఒక ప్రభుత్వ అధికారి అధికారికంగా సీజ్ చేసిన ప్రాంగణాన్ని అక్రమంగా తెరిచి కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పటికీ, సంబంధిత అధికారుల నుండి చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటన వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

అందువల్ల, ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపించి,
1.నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల ప్రాంగణంలో పుస్తకాలు, యూనిఫారాలు విక్రయిస్తున్న రావుస్ పాఠశాల యాజమాన్యంపై,
2.సీజ్ తొలగించబడినప్పటికీ తగిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించిన జహీరాబాద్ మండల విద్యాధికారిపై,
ఈ వ్యవహారంలో సహకరించిన ఇతర అధికారులపై కూడా చట్టపరమైన మరియు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరుతున్నాను.

ధన్యవాదములతో,

ఇట్లు
పబ్బతి సంతోష్ కుమార్
s/o పబ్బతి వెంకటేశం
ని||జహీరాబాద్, సంగారెడ్డి జిల్లా
సెల్ నెం.: 9705599809

విద్యార్థి నాయకుడు పబ్బతి సంతోష్ ప్రజా వాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది.

## ఘనంగా తకియ హజరత్ సయ్యద్ బూర్హాన్ అలీ షా ఆవరణలో మొహర్రం



**జహీరాబాద్, జూన్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా శాసనసభ పురపాలక సంఘం పరిదిలోని తకియ ఆవరణలో మొహర్రం నెల 5వఇ తేదీ నుంచి ఘనంగా జాతర కొనసాగుతుంది. ఇందులో బాగంగా ముఖ్యంగా మొహర్రం, నెల పదో, 11వ తేదీ రోజున జహీరాబాద్ పట్టణంలో గడి నుంచి హజ్రత్ హుస్సేని బాషా, మరియు హజ్రత్ జిల్ఫేఖర్ అలీ పీర్లను ఊరేగిస్తూ హజ్రత్ సయ్యద్ బుర్హాన్ అలీషా, చాంద్ పీర్ల ఆవరణలో ముగించడం జరుగుతుంది. అ నంతరం మొహర్రం 11వ తేదీ రోజున హజరత్ సయ్యద్ బుర్హాన్ అలీషా దర్గా ఆవరణలో పెద్ద ఎత్తున జాతర కొనసాగు తుంది. అదే విధంగా కుల మతాలకు అతీతంగా భక్తులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి దర్గాను దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి సంప్రదాయాల ప్రకారంగా కొనసాగిస్తున్న దర్గా, ముతవల్లి వో సజ్జద నషీన్ సయ్యద్ ఇక్బాల్ షా బ్రదర్ ముతవల్లి సయ్యద్ జమీర్ షా ఆధ్వర్యంలో జాతర కొనసాగిస్తారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పీర్లకు మొక్కులు చెల్లించడంతో పాటు నైవేద్యయ సమర్పించి తమ కోరికలు కోరుతారు. ఈ జాతరలో ప్రజలు కులమ తాలకు అతీతంగా పాల్గొంటారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ ముంతాజ్ షా, సయ్యద్ సాదిక్ అలీషా, సయ్యద్ పర్వీన్ షా, సయ్యద్ ఫహద్ షా, సయ్యద్ పారిస్ షా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రూ.73.66 లక్షలు జమ

ఏడు లారీల జొన్నల బిల్లులు చెల్లింపు --
పరపతి సహకార సంఘం కార్యదర్శి బైరు భాస్కర్



**కల్హేర్, జూన్ 30 (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన జొన్నలకు సంబంధించిన ఏడు లారీల బిల్లుల మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు పరపతి సహకార సంఘం కార్యదర్శి బైరు భాస్కర్ తెలిపారు. ఏడు లారీలకు సంబంధించిన మొత్తం రూ.73,66,550 రైతుల ఖాతాల్లో జమ అయ్యిందని ఆయన వెల్లడించారు. రైతులు తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించి చెల్లింపులను నిర్ధారించుకోవాలని సూచించారు. ఇంకా మిగిలిన లారీలకు సంబంధించిన బిల్లులు కూడా త్వరలో రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

# బిఎల్ఓ లు నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు





**జహీరాబాద్, జూన్ 29(ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామంలో ఎస్ఐఆర్, ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, గ్రామసర్పంచ్ చెల్లా శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఓట్ మ్యాపింగ్ ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ఐఆర్, కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలని కోరారు. బిఎల్ఓలు అందజేసే ఎన్యూమరేషన్ ఫారంలో తమ పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఓటు హక్కును పరిరక్షించు కోవాలని సూచించారు. బూతు లెవెల్ అధికారులు సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి తొలగించేందుకు బిఎల్ఓలు కృషి చేయాలని, నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు జూలై 24వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు మచ్చేందర్, రాజు, చెశ్మొద్దీన్, రాథోడ్ భీమ్ రావు నాయక్, గోవర్ధన్ రెడ్డి, అరుణ్ కుమార్, బి సి సెల్ అమిత్ కుమార్, నాయకులు పర్వేజ్ పటేల్, శ్రీకాంత్, ఇంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ బుజ్జమ్మ నాయకులు అనిల్, ముబీన్, రాచప్ప, అలోక్, నర్సింలు, శ్యామ్, రాజా సాబ్, నర్సింలు, ప్రేమ్, ప్రవీణ్, వారళ్ మరియు బూత్ లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా సిద్దం ఉజ్వల్‌రెడ్డి





**జహీరాబాద్, జూన్ 29(ప్రజా జ్యోతి న్యూస్)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాసిద్దం ఉజ్వల్‌రెడ్డి అధికారులను కోరారు. సోమవారం మండల పరిధిలోని బుర్దిపాడ్, చిరాగ్‌పల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన ఇంటింటికి వెళ్లి సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు, ఏజెంట్లతో మాట్లాడిన ఆయన.. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శ కాలను తు.చ.తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ప్రతి ఓటరు వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కచ్చితత్వంతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ నమోదు ప్రక్రియను సజావుగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం గ్రామాల్లో ఎన్యూమ రేషన్ పనుల పురోగతిని ఆయన స్వయంగా పరిశీలించి, కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి పలు కీలక సూచనలు, మార్గదర్శకాలు అందజేశారు. వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, సర్పంచ్ లు మల్లికార్జున్, సునీల్(యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు), కౌన్సిలర్ అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, అశ్విన్ పాటిల్, ఇమామ్ పటేల్, దిలీప్ కుమార్, కిష్టారెడ్డి, బూత్ లెవల్ అధికారులు, ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల కబ్జాలపై చర్యలు తీసుకోవాలి

### ఆర్డీవోకు కౌన్సిలర్ నామ స్రవంతి వినతి




**జహీరాబాద్, జూన్ 29(ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ 27వ వార్డు కౌన్సిలర్ నామ స్రవంతి ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని కోరుతూ ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. జహీరాబాద్ పట్టణంలోని పలు కాలనీలలో ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని, వెంటనే వాటిని నిలిపివేసి ప్రభుత్వ భూములను రక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అదేవిధంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న నాలా లను కూడా ఆక్రమించి నిర్మాణాలు చేపడు తున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఇటు వంటి ఆక్రమణల వల్ల భవిష్యత్తులో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడి వాటిలో ప్రజలకు అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని ఆమె సూచించారు. ముఖ్యంగా జహీరాబాద్ పట్టణంలోని అనేక అంగన్‌వాడీ కేంద్రాలు ఇప్పటికీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నా యని, ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆయా కేంద్రాలకు శాశ్వత సొంత భవనాలు నిర్మించా లని వినతి పత్రంలో కోరారు. ప్రభుత్వ భూములు, నాలాల ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకో వాలని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించా లని నామ స్రవంతి ఆర్డీవోను కోరారు.

# కల్తీ కల్లు దుకాణాలపై ప్రజావాణిలో పిర్యాదు

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 29:** నియోజకవర్గ వ్యాప్తంగా కృత్రిమంగా రసాయనాలతో కల్లు తయారు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న కల్లు దుకాణాల యజమానులపై చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ కు చెందిన పుండరీకం సోమవారం ప్రజావాణిలో సబ్ కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఖేడ్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్ని ఈత చెట్లు ఉన్నాయి,వాటినుండి ఎన్ని లీటర్ల కల్లు తయారవుతుంది అన్న ప్రశ్నలకు ఎక్సైజ్ అధికారుల వద్ద సమాధానం లేదని, ఖేడ్ మండలంలోని కల్లు కాంపౌండ్ లలో 4 నుండి 5 వేల లీటర్ల కల్తీ కల్లు తయారు చేస్తున్నారని,ప్రమాదకర రసాయనాలతో, అధిక లాభలకోసం పేద ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు.అందుకు సానుకూలంగా స్పందించిన విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

# మానని గాయాలు

**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరిగి ఏడాది పూర్తయ్యింది. గత ఏడాది జూన్ 30న పేలుడు జరిగి 54 మంది కార్మికులు మృతిచెందారు. రోజుల తరబడి కొనసాగిన సహాయక చర్యల్లో కార్మికుల మృత బాగాలు లభ్యమయ్యాయి. ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు కాలి బూడిదయ్యారు. దీంతో వారి పార్థివదేహాలను చూసే అవకాశం కూడా కుటుంబ సభ్యులకు దక్కలేదు. మృతి చెందిన కార్మికుల్లో అత్యధికులు ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, ఒరిస్సా ప్రాంతానికి చెందినవారు ఉన్నారు. మృతిచెందిన 54 మంది కార్మికుల్లో 25 మంది పర్మినెంట్ కాగా, 18 మంది క్యాజువల్, 11 మంది కాంట్రాక్టు వర్కర్లు ఉండగా మరో 28 మంది తీవ్రంగా గాయపడ్డారు. పరిశ్రమ యాజమాన్యం నిర్ల క్ష్యం వల్ల తమవారు చనిపోయారని బాధిత కుటుంబాలు ఆక్రోశం వెల్లగక్కుతున్నాయి. అదే సమయంలో కోటి రూపాయల పరిహారం ఇస్తామని మాట ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, పారిశ్రామిక యాజమాన్యం మాట తప్పడంపై బాధిత కుటుంబాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇవ్వకపోగా పరిశ్రమ యాజమాన్యం పైన చర్యలు తీసుకోలేదు. పరిశ్రమపై నమోదైన కేసును పూర్తిగా ప్రభుత్వం నీరుగార్చిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సిగాచి పరిశ్రమపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ నివేదికను సైతం ప్రభుత్వం పక్కన పెట్టిందన్న విమర్శలు ఉన్నాయి.

**ప్రమాదాల నుంచి పాఠాలు నేర్వని ప్రభుత్వం**

తెలంగాణలోనే అతిపెద్ద ప్రమాదం సిగాచిలో జరిగింది. ఒకే ప్రమాదంలో 54 మంది కార్మికులు మృతి చెందారు. సిగాచి పరిశ్రమలో తగిన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు నిపుణుల కమిటీ నివేదికలో పేర్కొంది. పరిశ్రమలోని స్ప్రేడ్రయ్యర్ల నిర్వహణ సరిగ్గా లేకపోవడం, 800 హెచ్‌పీ మోటార్లకు బదులుగా 1700 హెచ్‌పీ మోటార్లు వాడటం ప్రమాదానికి దారితీసినట్లు నిపుణుల కమిటీ పేర్కొంది. కంపెనీ నిర్లక్ష్యం కారణంగానే 54 మంది కార్మికులు మృతి చెందినట్లు నిపుణుల కమిటీ నివేదికలో తెలిపింది. ఈ మేరకు నిపుణుల కమిటీ 128 పేజీలతో ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. భవిష్యత్‌లో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన భద్రతా చర్యలను నిపుణుల కమిటీ తన నివేదికలో సూచించింది. ప్రభుత్వం ఇప్పటి వరకు నిపుణుల కమిటీ నివేదికను అమలు చేయడంలేదు.

దీంతో ప్రభుత్వం తీరుపై కార్మిక సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరిగిన తర్వాత సంగారెడ్డి జిల్లాలోని ఫార్మా ఇతర కంపెనీల్లో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల్లో కార్మికులు మృతి చెందడంతో పాటు పలువురు తీవ్రంగా గాయపడుతున్నారు. గత ఏడాది నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 15కు పైగా ప్రమాదాలు జరిగాయి. ముఖ్యంగా ఫార్మా కంపెనీల్లో బాయిలర్లు పేలడం, గ్యాస్ లీకేజీలు లాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇటీవల బొల్లారంలోని ఓ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో కార్మికుడు మృతి చెందాడు. జహీరాబాద్ సమీపంలోని బూచినెల్లి వద్ద ఉన్న పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు మృతిచెందాడు. ఈ ఏడాది ప్రారంభంలో కాజిపల్లిలోని ఓ ఫార్మా కంపెనీలో విషవాయువులు లీక్ కావటంతో ఒక కార్మికుడు మృతి చెందాడు. కాజిపల్లి పారిశ్రామిక వాడలోని రానేడైకాస్ట్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు మృతి చెందాడు. పటాన్‌చెరులోని పెన్నార్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు మృత్యువాత పడ్డారు. అధికార యంత్రాంగం ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టడం లేదు. పరిశ్రమలో ఎన్విరాన్‌మెంట్ హెల్త్ అండ్ సేఫ్టీ పాలసీ(ఈహెచ్ఎస్)ని తప్పకుండా అమలు చేయాలి. అయితే ఏ కంపెనీలో కూడా ఈహెచ్ఎస్‌లో పేర్కొన్న భద్రతా ప్రమాణాలు పాటించడంలేదు. ప్రతి పరిశ్రమలోని యంత్రాలు, బాయిలర్లు, రియాక్టర్లు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తరచూ తనిఖీ చేస్తూ ఉండాలి. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌ను పరిశ్రమల యాజమాన్యాలు తమ వలలో వేసుకుని ఎలాంటి తనిఖీలు లేకుండానే ఎన్‌వోసీ సర్టిఫికెట్లు పొందుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఫార్మా కంపెనీల్లో ఉపయోగించే రియాక్టర్లు, బాయిలర్లు, పైప్‌లైన్లు, ఇతర యంత్రాలు నిర్ణీత సమయం తర్వాత వాటి వాడకం నిలిపివేసి కొత్త యంత్రాలను బిగించుకోవాల్సి ఉంటుంది. కొత్త రియాక్టర్లు, బాయిలర్లు, యంత్రాలు కొనుగోలు చేస్తే ఎక్కువ డబ్బులు ఖర్చు అవుతాయన్న కారణంతో కంపెనీలు పాత యంత్రా లు, రియాక్టర్లు, బాయిలర్లను వాడటం కారణంగానే తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగంతో పాటు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పరిశ్రమలో భద్రతా చర్యలు తప్పకుండా అమలయ్యేలా చూస్తే కార్మికులకు భద్రత ఉంటుంది. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

**చేర్యాల :** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త, బూత్ లెవల్ ఏజెంట్ బాధ్యతాయుతంగా పని చేయాలని, ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. జనగామలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేర్యాల, మద్దూరు,ధూళిమిట్ట, కొమురవెల్లి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితా సవరణ పై బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్యూమరేషన్ ఫామ్‌లు సక్రమంగా నింపడంలో ప్రజలకు సహకరించాలన్నారు. బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి రెండు ఎన్యూమరేషన్ ఫామ్‌లు అందజేస్తారని, వాటిలో ఒకదాన్ని పూర్తి చేసి బీఎల్‌వోకు ఇవ్వాలని, మరో కాపీని రసీదుగా భద్రపర్చుకోవాలన్నారు. ఫామ్‌లో ఓటరు పేరు వారి కుటుంబ సభ్యుల వివరాలు, ఈపీఐసీ నంబర్ తదితర వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయించాలన్నారు. కుటుంబంలోని ఓటర్ల వివరాలను ఒకేచోట నమోదు చేసి ఫ్యామిలీ మ్యాపింగ్ ప్రక్రియ అత్యంత కీలకమని, 2002 ఓటర్ల జాబితాను ప్రామాణికంగా



పరిగణిస్తారని వివరించారు.ఆధార్‌లో ఉన్న వివరాలకు అనుగుణంగా ఫామ్ నింపాలని, డిక్లరేషన్‌పై సంతకం చేయాలని, 18 ఏండ్లు పూర్తి చేసుకున్న కొత్త ఓటర్ల కోసం బీఎల్‌వోలు అందించే ఫామ్-6ను తప్పకుండా నింపి సమర్పించాలన్నారు. జూలై 24 వరకు ఇంటింటా వెరిఫికేషన్, ఫామ్‌ల సేకరణ జరుగుతుందని, జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదలవుతుందని, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్స్ స్వీకరణ ఉంటుందని, అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తారని తెలిపారు. ఓటర్లు ఆఫ్‌లైన్‌తో పాటు ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌ల ద్వారా సర్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా వచ్చిన సర్ విధానం ద్వారా ఓటును సరి చేస్తున్నారని, ఓట్ల తొలిగింపు, చేర్పులు, మార్పులు, చనిపోయిన వారి వివరాలు, డబుల్ ఓట్లు చెక్ చేస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో ఓటు లేకపోతే మనిషి బతికున్నా చనిపోయిన వారితో సమానంగా చూస్తారని, అర్హులకు ఓటు హక్కు ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# రైతులను ఆదుకుంటాం

**కోహెడ :** రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని కూరెళ్లలో ఆయన ఏరువాక పౌర్ణమి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి తెలంగాణ రైతాంగ సంస్కృతికి ప్రతీక అన్నారు. సాగునీటి వసతుల పెరుగుదల , నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ నాణ్యమైన విత్తనాలు మాత్రమే వాడాలన్నారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ ప్రకృతికి అనుకూల వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు. వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బోయిని నిర్మలాజయరాజ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శెట్టి సుధాకర్, సర్పంచ్ బండారి లక్ష్మి, నాయకులు మంద ధర్మయ్య, చేపూరి శ్రీశైలం, బందెల బాలకిషన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.